## విపత్తు నివారణకు.. ముందస్తు ప్రణాళిక సిద్దం చేసుకోండి

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, డిసెంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధిః**

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు విపత్తు నివారణకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకునేందుకు సంబంధిత శాఖలు నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను అదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ముందస్తు జాగ్రత్త చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జేసి విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు, ఆర్డీఓలు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈసందర భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వైఫరిత్యాలు, భారీ వర్షాలు వరదలు తదితర విపత్తుల నుండి రక్షించుకునేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ప్రణాళికలు సిద్దం చేసుకోవడంతో పాటు సంబంధిత నివేదికలు ఇవ్వాలని జిల్లా అధికారులను అదేశించారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల వాగులు వంకలు ఉప్పొంగడం వల్ల గ్రామాల మధ్య రహదారుల రాకపోకలు నిలిచిపోయాయన్నారు. జిల్లాలో 21 వాగులు, 54 గ్రామాల రహదారులకు అనుసంధానమై ఉన్నాయన్నాయని వాటి పటిష్ట భద్రతకు చర్యలు తీసుకోవాలన్నారు. నంద్యాల పట్టణానికి అనుకొని ఉన్న కుందూనదిలో కుందేరు, బుగ్గవంక, పాలేరు, గాలేరు, మద్దిలేరు, సప్పటి వాగులు కలువడం, వాగుల చుట్టు ఉన్న స్థలాలు అ క్రమణలకు గురికావడం వల్ల భారీ వర్షాలు కురిసినా వరదలువచ్చినా నంద్యాల పట్టణానికి ప్రమాదం గురయ్యే అవకాశం ఉందన్నారు. ఆత మకూరు డివిజన్‌లో ఇటీవల కురిసిన వర్షాలకు ముందస్తు జాగ్రత తలు తీసుకోకపోవడం వల్లే పంట పొలాలు దెబ్బతిన్నాయన్నారు. అలాగే శ్రీశైలం వెళ్లే రహదారిలో కొండచరియలు విరిగిపడి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడిందన్నారు. ప్రధానంగా భారీ వర్షాలు, వరదలు కరువు తదితర కారణాల వల్లనే విపత్తులు సంభవిస్తాయని వీటికి అనుగుణంగా ప్రణాళిక సిద్దం చేసుకోవాలని కలెక్టర్ అదేశించారు.



## పెండింగ్ కేసులను.. త్వరితగతిన పూర్తి చేయండి

**- గడివేముల పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డీయస్పీ**

**గడివేముల, డిశంబర్27, ప్రభాతవార్త;**

పోలీస్‌స్టేషన్‌లలో పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని డీయస్పీ పి.శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం గడివేముల పోలీస్‌స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా డీయస్పీ తనిఖీ చేశరు. పోలీస్‌స్టేషన్‌లోని పెండింగ్ కేసులు, కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీయస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో పోలీసులు పల్లె నిద్ర కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. చట్టాల గురించి తెలియజేయాలన్నారు. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, పేకాట, అక్రమ మద్యం తరలించే వారిపై ఉక్కుపాదం మోపాలన్నారు. డీయస్పీ వెంట పాణ్యం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, గడివేముల ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి, పోలీసులు ఉన్నారు.



# సామాన్యుల గుండె.. గుబేల్..!



- పెరిగిన విద్యుత్ బిల్లులతో హడలిపోతున్న సామాన్యులు
- ప్రభుత్వం తీరుపై ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రజలు

**కరెంట్ బిల్లు చూసి సామాన్యులు సైతం అవాక్కవుతున్నారు. కరెంట్ బిల్లు చూడగానే లబ్ధిదారులు వామ్మో మేము ఇంత కరెంట్ వాడుకోలేదని విద్యుత్ అధికారులతో వాదిస్తున్నారు. ఎప్పుడూ రానివిధంగా కరెంట్ బిల్లులు కూటమి ప్రభుత్వంలో అధిక చార్జీలను వేసి వసూళ్లు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే....**




**హాలహర్వి, డిశంబర్27, ప్రభాతవార్త;**

హాలహర్వి మండలంలోని 15 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మండలంలోని ఏ గ్రామానికి వెళ్లినా కరెంట్ బిల్లులతో సామాన్యులు హడలి పోతున్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని కూలీలు పూట గడవక ఉదయం నుంచి సాయంత్రం వరకు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతులు, కూలీలకు ఊహించని విధంగా కరెంట్ బిల్లుల మోత అంతా ఇంతా కాదు. కరెంట్ బిల్లులు చూస్తుంటే గుండెలు ఆగిపోతున్నాయని ప్రజలు వాపోతున్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఒక్క రూపాయి కూడా బిల్లు వసూలు చేయలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంట్ బిల్లులు భారీగా భారం మోపుతున్నారని ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు మండి పడుతున్నారు. పెద్ద మొత్తంలో బిల్లులు కట్టలేము, పెద్ద మొత్తంలో కరెంట్ బిల్లు కట్టాలంటే మా చేతకాదని ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు మినిమం బిల్లు వసూలు చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కాగా ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారులు 200 యూనిట్లు దాటితే ఎంతవరకు కరెంట్ కాల్చి ఉంటారో అంత డబ్బులు ప్రభుత్వానికి చెల్లించాలి. సర్వీస్ డేటట్ఆఫ్ రిలీజ్ నుంచి బిల్లు పెండింగ్ ఉంటుంది. 2016 సంవత్సరం కంటే ముందు 100 యూనిట్లు ఉండేది. 2016 నుంచి 200 యూనిట్లు ఉచితంగా సరఫరా అవుతుంది. చాలా చోట్ల కరెంట్ స్టవ్, వాటర్ హీటర్లు వాడుతున్నందున కరెంట్ బిల్లు ఎక్కువగా వచ్చి ఉంటాయని విద్యుత్ అధికారులు చెబుతున్నారు.

- కరెంట్ ఆదా చేసుకోవాలి ; జంబన్న, విద్యుత్‌శాఖ ఏఈ, హాలహర్వి

200 యూనిట్లు దాటిన ఎస్సీ, ఎస్టీల వారినే బిల్లులు చెల్లించాలని చెబుతున్నాం. ఎక్కువ బిల్లు వస్తే వాయిదాల పద్ధతిలో చెల్లించాలి.



## పవర్‌పోతే.. పవర్‌పై.. గుర్తొచ్చిందా..!

**- ఇప్పుడు ప్రజలపై మొసలి కన్నీరు కపట ప్రేమ**

**ఆదోని, డిసెంబరు 27, ప్రభాతవార్త**

వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రజలపై విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలను బాదినప్పుడు రాని ప్రేమ వైసిపి ప్రభుత్వానికి పదవి పవర్ పోయిన వెంబడే విద్యుత్ పవర్‌పై గుర్తొచ్చిందా అని జనసేన ఇంచార్జ మల్లప్ప అన్నారు. శుక్రవారం స్థానిక జనసేన కార్యాలయం నందు విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రజలపై ట్రూఅప్ చార్జ్ అంటూ పలు రకాలుగా విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై భారం పెట్టి విద్యుత్ చార్జీలను వసూలు చేసి తీరా వైసిపి ప్రభుత్వం అధికారం కోల్పోవడంతో తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ చార్జీలు పెంచారంటూ నిరసనలు చేయడం సిగ్గుచేటన్నారు. విద్యుత్ చార్జీలు పెంచాలని జీఓను ఎన్నికల ముందు వైసిపి ప్రభుత్వమే జీఓ అమలు చేసిందని కూటమి ప్రభుత్వం ఎక్కడ కూడా విద్యుత్ చార్జీలను పెంచలేదన్నారు. వైసిపి ప్రభుత్వం చేసేదంతా చేసి తీరా ఇప్పుడు వైసిపి ప్రభుత్వం ప్రజలపై మొసలికన్నీరు కారుస్తుందని అన్నారు. వైసిపి హయాంలో ఎమె ్మల్యే సాయిప్రసాద్‌రెడ్డి అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పులిరాజు, రేణువర్మ, రాజశేఖర్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



## జగన్‌రెడ్డి పాలనలో 10 సార్లు.. విద్యుత్ చార్జీలు పెంచారు

**- టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి**



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 27, ప్రభాతవార్తః**

జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో 10 సార్లు విద్యుత్‌చార్జీలు పెంచారని ఈరోజు సిగ్గులేకుండా వైసీపీ నాయకులతో ధర్నాలు చేయించడాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారని టిడిపి జిల్లా అధ్య క్షులు పితిక్కారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేఖరు లతో మాట్లాడుతూ వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని ఐదు సంవత్సరాలు పాలించి పిచ్చి తుగ్లక్‌ను మరిపించేలా పాలన కొనసాగించారన్నారు. 2024 ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ప్రజలు జగన్‌రెడ్డి చీకొట్టి ప్రతిపక్ష హోదా కూడ లేకుండా చేశారని మతిభ్రమించిన జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి తన పిచ్చిచేష్టాలను మొదలు పెట్టారని విమర్శించారు. 2019లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం కోల్పోయిన నాటికి రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా జగన్‌కు అప్పగిస్తే జగన ఐదు సంవత్సరాల అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని అదోగతిపాలు చేశారన్నారు. పిపిఎలను రద్దుచేయడంతో సోలార్, విండ్ పెట్టుబడిదారులను బెదిరించి వారినిరాష్ట్రం నుంచి వెల్లగొట్టారన్నారు. జగన్ ద్వంద రాజకీయాలను ప్రజలు గ్రహించి బూటకపు అందోళనలకు దూరంగా ఉంటున్నారని కేవలం ఉనికి కోసం జగన్ ఇలాంటి చౌకబారు కార్య క్రమాలు చేస్తున్నారని ఇకనైనా వాటికి స్వస్తిపలికి నిజాలు ప్రజలకు వివరించాలని

## విద్యుత్ చార్జీలను పెంచిన ఘనుడు జగన్‌రెడ్డి

**- టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ**

**ఆదోని, డిసెంబరు 27, ప్రభాతవార్త**

2019నుండి 2024వరకు మొత్తం పదిసార్లు విద్యుత్ చార్జీలను పెంచిన ఘనుడు మాజీ సిఎం జగన్‌రెడ్డి అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోనే విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలకు షాక్ ఇచ్చారన్నారు. ఒక్కసారిగా 15శాతం విద్యుత్ చార్జీలను పెంచారన్నారు. పిచ్చి తుగ్లక్‌కు తాను ఏమాత్రం తీసిపోను అని జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి రుజువు చేశారన్నారు. తాను పెంచిన విద్యుత్ చార్జీల మీద తన పార్టీ నాయకులతో తానే ధర్నా చేస్తున్నారన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన షాక్‌కు జగన్‌రెడ్డి కోలుకుంటారనుకున్నాము కానీ ఇంకా అదేపంథాలో కొనసాగుతున్నారన్నారు. 2019లో తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోయే నాటికి రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా జగన్‌రెడ్డికి అప్పగించామని అయితే ఐదేళ్లలో అనాలోచిన నిర్ణయాలతో రాష్ట్రాన్ని అధోగతిపాలు చేశాడన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎడాపెడా విద్యుత్ కొనుగోలు జరిపి ఆ భారాన్ని ప్రజలపై వేయాలని అధికారంలో ఉన్నప్పుడే జగన్‌రెడ్డి ఈ ఆర్‌సిని కోరారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా 2021-22కి ఏపిఈఆర్‌సి అప్రూవ్ చేసిన ట్రూఅప్ చార్జెస్ రూ.3,082కోట్లు,2022-23 ఏపిఈఆర్‌సి అప్రూవ్ చేసిన ట్రూఅప్ చార్జెస్ రూ.6073కోట్లు,2023-24 ఏపిఈఆర్‌సి కోసం పంపిన ట్రూఅప్ చార్జెస్ రూ.11000కోట్లు పైన పేర్కొన్న 2022-23,2023-24 రెండేళ్ల చార్జీలను ప్రజలపై భారం మోపాలని జగన్ ప్రభుత్వమే ఆ చార్జీలను ఆమోదించి ఈఆర్‌సికి పంపిందన్నారు. జగన్ హయాంలో పెంచాల్సిన చార్జీలపై జగన్‌రెడ్డి ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందని ఆమె పేర్కొన్నారు.




## రోడ్ల నిర్మాణాల్లో రాష్ట్రంలో జిల్లాకు మొదటి స్థానం

: రెవెన్యూ సదస్సుల అర్జీలను త్వరగా పరిష్కరించాలి
: ఇళ్ళ నిర్మాణాల్లో పురోగతి లేకపోతే చర్యలు
: ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే లో వేగవంతం కావాలి
జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, డిసెంబర్ 27, ప్రభాతవార్త :**

పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా నిర్మిస్తున్న అంతర్గత సీసీ రోడ్లు, అప్రోచ్ రోడ్లను 82 శాతం పూర్తిచేసి రాష్ట్రంలో కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ నుండి హౌసింగ్, రెవెన్యూ సదస్సులు, పిజిఆర్ఎస్, పంచాయతీ రాజ్ సీసీ రోడ్లు, ఉపాధి హామీ, ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే తదితర అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ ఇంటర్నల్ సీసీ రోడ్ల పనులకు సంబంధించి జిల్లాలో 813 సీసీ రోడ్ల పనులు, 17 అప్రోచ్ రోడ్ల పనులకు గాను ఇప్పటివరకు 682 పనులు పూర్తి చేసి 82 శాతం పురోగతి సాధించి రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉన్నామని కలెక్టర్ పేర్కొన్నారు..మిగిలిన రోడ్ల నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ తహశీల్దార్లను ఆదేశించారు.. ఇప్పటివరకు 513 అర్జీలను పరిష్కరించారని, పరిష్కారాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దేవనకొండ మండలంలో ఒక అర్జీ కూడా పరిష్కారం కాకపోవడంతో కలెక్టర్ తహశీల్దార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.. సదస్సులు మొదలయి 21 రోజులైనా ఒక్క అర్జీ కూడా పరిష్కారం కాకపోవడం ఏంటని కలెక్టర్ తహశీల్దార్ ను ప్రశ్నించారు..చిన్న చిన్న సమస్యలను కూడా పరిష్కారం చేయకుండా ఏం చేస్తున్నారని కలెక్టర్ ప్రశ్నించారు. హౌసింగ్ కి సంబంధించి జనవరి 3వ తేదిన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తైన లక్ష




ఇళ్లను ప్రారంభించే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా జరుగనుందని, ఆ మేరకు జిల్లాలో పూర్తయిన ఇళ్లను ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియామకం చేస్తూ ఉత్తర్వులను సిద్ధం చేయాలని కలెక్టర్ హౌసింగ్ పీడీని ఆదేశించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి కొన్ని మండలాల్లో అధికారులు పట్టించుకోవడం లేదని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు..కూలీలను సమీకరించకుండా ఏదో ఒక కారణం చెప్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న 3 నెలల్లో వంద శాతం లక్ష్యాలను సాధించేలా పనులు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎంపిడిఓ లు క్షేత్ర స్థాయి పర్యటనల గురించి తెలుసుకోడానికి టూర్ డైరీ లను తెప్పించాలని కలెక్టర్ జిల్లా పరిషత్ సీఈఓ ను ఆదేశించారు.. గ్రామాల్లో మంచి నీటి ట్యాంకుల క్లీనింగ్, క్లోరినేషన్ చేసే ప్రక్రియలో హోళగుంద, పెద్ద కడుబూరు మండలాలు వెనుకబడి ఉన్నాయని, క్లీన్ చేయించి క్లోరినేషన్ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు..2వ ఫేజ్ లో 160 చెత్త సంపద తయారీ కేంద్రాలకు గాను 140 మాత్రమే ఆపరేషన్ లోకి తీస్కొని వచ్చారన్నారు .. పెండింగ్ లో ఉన్న వాటిని త్వరితగతిన ఆపరేషన్ లోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపిడిఓ, ఈఓఆర్డీ లను ఆదేశించారు... పెండింగ్ లో ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రాల నిర్మాణాలు జనవరి చివరి నాటికి పూర్తి చేయాలన్నారు... ఎం ఎస్ ఎం ఈ సర్వే ని వేగవంతం చేసి, వచ్చే 20 రోజుల లోపల పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపీడీవోల ను ఆదేశించారు. సబ్ కలెక్టర్, ఆర్డీవోలు ఈ అంశంపై సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.. వీడియో కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, జడ్పి సీఈవో నాసర రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, డ్వామా పిడి వెంకట రమణయ్య, డిపిఓ భాస్కర్ తదితరులు పాల్గొంన్నారు

## సమన్వయంతో పని చేయండి : ఎస్పీ బిందు మాధవ్

: కానిస్టేబుల్ అభ్యర్థులకు డిసెంబర్ 30 నుండి ఫిబ్రవరి 1 వ వరకు దేహదారుఢ్య పరీక్షలు.
: అభ్యర్థుల పట్ల మర్యాదగా, సహనంతో వ్యవహరించాలి...



**కర్నూలు, డిసెంబర్ 27, ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు ( కర్నూలు, నంద్యాల) జిల్లా కు సంబంధించి పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు ఏపీ ఎస్పీ బెటాలియన్ మైదానంలో డిసెంబర్ 30 వ తేది నుండి ఫిబ్రవరి 1 వరకు దేహదారుఢ్య పరీక్షలు జరగనున్నాయని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పరీక్షల నిర్వహణలో పాల్గొనే పోలీసు సిబ్బందితో జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లా ఎస్పీ గారు సమావేశమై మాట్లాడారు. ఫిజికల్ మెజర్మెంట్ ఎఫిషియన్సీ పరీక్షలను ప్రణాళికాబద్ధంగా, సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. పరీక్షల నిర్వహణ సిబ్బంది బాధ్యతల పై అవగాహన కల్పించారు. ఉద్యోగం సాధించాలనే ఒత్తిడిలో అభ్యర్థులు ఉంటారని, వారి పట్ల మర్యాదగా , సహనంతో వ్యవహరించాలని పోలీసుసిబ్బందికి జిల్లా ఎస్పీ గారు సూచించారు. ఈ దేహదారుఢ్య పరీక్షలకు సుమారు 10 వేల మంది అభ్యర్థులు హాజరుకావచ్చన్నారు. అభ్యర్థులకు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత బయోమెట్రిక్, ఎత్తు, ఛాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు , ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు ఉంటాయన్నారు. రిజల్ట్ కౌంటర్ వరకు అంచెలంచెలుగా సమగ్రంగా విధులు నిర్వర్తించేలా అవగాహన చేశారు. ఎమైనా సందేహాలు, సమస్యలుంటే పోలీసు ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. పోలీసు కానిస్టేబుళ్ళ దేహదారుఢ్య పరీక్షల రిక్రూట్ మెంట్ పూర్తయ్యే వరకు అందరూ బాగా పని చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ , జిల్లా పోలీసు కార్యాలయం సూపరింటెండెంట్లు , డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల పెనుభారాన్ని తగ్గించండి..

: సృష్టించిన సంపద ఎవరి జేబుల్లోకి పోయిందో చెప్పండి...
: 6నెలల్లో ప్రజలపై 1585కోట్ల విద్యుత్ భారం
: ప్రజల పక్షాన పోరాటాలు చేస్తాం.. వెన్నంటి ఉంటాం



**నంద్యాల, డిశంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి**

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కేవలం 6నెలల వ్యవధిలోనే రెండు సార్లు విద్యుత్ చార్జీలను పెంచి రాష్ట్ర ప్రజలపై కరెంటు చార్జీల బాదుడును పెంచిందని, పెంచిన కరెంట్ చార్జీలను కూటమి ప్రభుత్వం వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నంద్యాల నియోజకవర్గంలో శుక్రవారం వైఎస్సార్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యర్తలు, విద్యుత్ వినియోగదారులు పెద్ద ఎత్తున నంద్యాల పట్టణం సాయిబాబ నగర్ ఆర్చ్ నుండి ర్యాలీగా తరలి వచ్చి విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎస్ఈ సుధాకర్ కుమార్ కు పెంచిన చార్జీలను తగ్గించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అలాగే స్థానికంగా పెండింగ్లో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మీడియాతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజల వద్దకు వెళ్లి విద్యుత్ చార్జీలను పెంచమని మోసపు వాగ్దానాలను గుప్పించారని విమర్శించారు. అయితే ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్న 6నెలల కాలంలో రెండుసార్లు విద్యుత్ చార్జీలను పెంచి రాష్ట్ర ప్రజలపై దాదాపుగా 15485కోట్ల అదనపు భారాన్ని మోపడం దారుణం అన్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ చార్జీల బాదుడుపై పోరాటానికి సిద్ధం అయ్యామన్నారు. విద్యుత్ చార్జీలను పెంచి ప్రజల నడ్డివిరుస్తున్నారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా చంద్రబాబునాయుడు అనేక సభల్లో జగన్మోహన్ రెడ్డి బాదుడే బాదుడని వెటకారంగా మాట్లాడటాన్ని ప్రజలు గమనించారిని, అయితే నేడు చంద్రబాబు పెంచిన విద్యుత్ చార్జీలు బాదుడే బాదుడు కాదా అని సూటిగా ప్రశ్నిస్తున్నామని ఎద్దేవాచేశారు. 200 యూనిట్లు ఉచితంగా పేదలకు ఇస్తామని చెప్పి విద్యుత్ బిల్లులను వసూలు చేస్తున్నారని గుర్తుకు చేశారు. సంపద సృష్టిస్తున్న సంపద ఎక్కడికి పోతున్నది, ఎవరి జేబుల్లోకి పోతున్నదో చెప్పాలన్నారు. టీడీపీ మోసపు మాటలను నమ్మరని, ప్రజలు కూటమి ప్రభుత్వ విధానాలను తిరస్కరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి పి మధుసూదన్ రెడ్డి వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ , వైఎస్ఆర్సిపి కౌన్సిలర్స్ కోఆప్షన్ సభ్యులు వార్డు ఇన్చార్జిలు సర్పంచులు ఎంపీటీసీలు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిగా... డా.పి.శాంతికళ

**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 27, ప్రభాతవార్తః**

కర్నూలు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారిగా డాక్టర్ పి శాంతికళ డా.ఎల్ భాస్కర్ నుండి పదవి బాధ్యతలు స్వీకరించారు. కడప జిల్లా జమ్ములమడుగులో ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారిగా పనిచేస్తు పదోన్నతిపై కర్నూలు జిల్లాకు రావడం జరిగిందన్నారు. అధికారులు సిబ్బందిని వారిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వివిధ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించి వారు పర్యవేక్షిస్తున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న అసంక్రమిత వ్యాధుల సర్వే (ఎన్‌సిడి 3.0) పురోగతిపై ఆరాతీశారు. జాతీయ ఆరోగ్యకార్యకర్తల ప్రగతి 100 శాతం ఉండునట్లు అధికారులు సిబ్బంది పనిచేయాలని కర్నూలు జిల్లాను ప్రథమస్థానంలో ఉంచాలని తెలిపారు.



# అప్పుడు అధికారం ఉండి కనుసైగలే దిక్కాయే.. నేడు అధికారం లేకపోయినా నోరు మిద పదాయే

: నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నంద్యాల, డిశంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి

నంద్యాల మున్సిపాలిటీలో కౌన్సిల్ సమావేశాలు అంతా చిత్ర విచిత్రంగా జరుగుతుంటాయి. ఇక్కడ అభివృద్ధి జరిగిన జరగకపోయినా అంతా గోప్యం... అనే మాట తప్ప మరొకటి వినిపించదు. నాడు అధికారము ఉండి కూడా వైసిపి కౌన్సిలర్లలో కనుసైగలతో కాలం గడిపారు. నేడు అధికారం లేకపోయినా నోరు మెదపడం లేదు అనే విమర్శలు వినిపిస్తున్నాయి. నంద్యాల మొన్సుపాల్టిలో అబి వృద్ధి గురించి తెలుసుకుందామంటే భూతద్దము వేసి చూసిన కనిపించరాదాయో అనే వారు ఇప్పుడు బైనాకులర్స్ తో చూసిన కనిపించడము లేదని అంటున్నారు. సచివాలయంలో పనులు జరుగుతాయంటే అక్కడ సరైన సమాయానికి సిబ్బంది రారు,కొందరు అక్కడికి పోయిన వారికి అదృష్టము ఉండి ఎవరైనా ఉంటే పనులు జరగాలంటే పైసలు ఇవ్వందే పనులు జరగడము లేదనే అరోపనలు వినిపిస్తున్నాయి. వైసిపి ప్రభుత్వంలో అబివృద్ది లేదు కూటమి ప్రభుత్వంలో అబివృద్ధి లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా నంద్యాల మున్సుపాల్టిలో చాలా హైలెట్లు కనిపిస్తుంటాయి అందులో మచ్చుయకకు కొన్నినంద్యాలలో కాల్వల్లోపూడిక పనులు చేశారు కాని ఎక్కడెక్కడ ఎంత ఖర్చు పెట్టారో గోప్యంమటా? ఎస్బిఐ కాలనీలో 2313 షాట్ ఫాల్స్ ఎందుకు పెటాబ్టరో ఎవరికి చెప్పరు. అడిఒగినా అంతా గోప్యమే అనుమతులు లేని నిర్మాణాలు వివరాలు గోప్యమేనటా? రెండు మూడు అంతస్తులు విచ్చలవిడిగా కడుతున్నా అనుమతులు ఉన్నాయో లేవో అంతా గోప్యమే?ఇంటి పన్నులు కొళాయి పన్నులు 9 కోట్లు బకాయిలు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయో గోప్యమే మరి? గత 15ఏళ్లుగా అదికారులు సిబ్బంది జీతాలు తీసుకుంటూ వసూళ్లలో నిర్లక్ష్యం ఉందుకు వహించారో అదియును గోప్యమే? డొమెస్టిక్ కొళాయి కనెక్షన్లు ఎన్ని, ఉన్నాయో గోప్యం, కమర్షియల్ కుళాయి కనెక్షన్లు ఎన్ని ఉన్నాయో గోప్యమేనటా? డొమెస్టిక్ పేరుతో కమర్షియల్ కనెక్షన్‌లు జాబితా గోప్యం వాహనాలకు ప్రతి నెల డీజల్ బిల్లులు వివరాలు కూడా గోప్యయమేనటా? మున్సుపాల్టిలో ఎన్ని వాహనాలు ఉన్నాయి ఎన్ని పని చేస్తున్నాయి వివరాలు కూడా రహస్యమే? మున్సుపాల్టిలో పని చేస్తున్న డ్రైవర్ జీతాలు మున్సుపాల్టి నిదులు చెల్లిస్తున్న రహస్యమేనటా? డంపింగ్ యార్డు నుంచి చెత్త కుందూ నది పరిసరా ప్రాంతాల్లో మళ్లించిన కాంట్రాక్టరుకు చెల్లించి రూ 3.5కోట్లు చెక్కు ఇచ్చినా గోప్యమేనటా? అక్కడి నుంచి ఇక్కడికిచెత్తను తరలించిన కాంట్రాక్టరు ఉత్తి పుణానికి రూ 3.5 కోట్లు కూడా రహస్యమేనటా? నంద్యాల పట్టణంలో కాల్వలు రోడుప్డ కల్వర్ట్ఎక్కడ వేస్తున్నారో ఎన్ని నిదులు మంజూరు చేస్తున్నారో అదియునూ గోప్యమేనటా?ఇప్పటి వరకు కాంట్రాక్టర్లు ఎన్ని పనులు పనులు చేశారో కూడా రహస్యమే? కాంట్రాక్టర్లకు ఎన్ని కోట్లు బకాయిలు ఉన్నాయో అది కూడా గోపస్యయమేనాటా? వీదిదీపాలకు ఎంత ఖర్చు పెడుతున్నారో గోప్యమే మరీ; సెంటర్ లైటింగ్‌కు ఎంత ఖర్చు పెడుతున్నారో కూడా అంతా నైరహస్యమేనటా?42వార్డులో గుంతలు ఎక్కడ పూడ్చుతున్నారో గుంతలు పూడ్చడానికి పొదరు ఎక్కడ కొంటున్నారో ఎంత ఖర్చుపెడుతున్నారో గోవ్యమేనటా? ప్రస్తుతము 10.12 లక్షలేచూపించడములో మర్మమంటో? స్టేషనరీ ఖర్చులు కౌన్సిల్ సమావేశము ఖర్చులు కుక్కలు కోతుల దోమల నియంత్రణ గాలికి కొన్ని ప్రవేటు అసుపత్రులకు ఇచ్చిన కొలాయి కనెక్షన్లు డొమెస్టిక్ ఇచ్చారా? కమర్షియల ఇచ్చారా? అదియునీ రహస్యమే? జగజ్జననీ నగర్ రైతునగరులో నిర్మించిన ఇళ్లకు ఎన్నిటికి అనుమతులు ఉన్నాయో అ ప్రాంతాల్లో ఇంటి పన్నులు వివరాలు నందమూరి నగరు వైయస్‌నగరు అటో నగరు ప్రాంతాల్లో రోడ్లు కాల్వలు గాలికి వదిలేశారనే అరోపనలు ఉన్నాయి. ఇలా చెపుకుంటూ పోతా నంద్యాల మున్సుపాల్టిలో ఏమి జరిగిన అంతా నైరహస్యమేనటా. చూద్దాం నేటి కౌన్సిల్ సమావవేషాల్లోనైనా నోరు మెదుపుతారో నాటి కనుసైగలే కొనసాగుతాయో చూడాల్సి ఉంది? చూడటం తప్ప ఏమి చేస్తాం?మరీ?

## అల్లుగుండులో సిపిఐ 100వ వార్షికోత్సవ వేడుకలు

వెల్దుర్తి,డిసెంబర్27,ప్రభాతవార్త

మండల పరిధిలోని అల్లుగుండు గ్రామంలో సిపిఐ 100వ వార్షికోత్సవ వేడుకలు సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ గ్రామ కార్యదర్శి చిలిపిక్రిష్ణ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి టి.క్రిష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలోనే కార్మిక సంఘాన్ని ఏర్పాటుచేసుకునే హక్కును సాధించడంతో పాటు పారిశ్రామిక వివాదాల పరిష్కార చట్టవ ంటి చట్టాలను కమ్యూనిష్టు పార్టీ సాధించిందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ,గ్రామ కార్యదర్శి చిలిపిక్రిష్ణ ,మండల నాయకులు డి.రాజు,చిన్నమాదులు,గ్రామనాయకులు ఎల్లశీను,ఆంజనేయులు,మహేష్,బ్రహ్మయ్య,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వర్మి కంపోస్టు ద్వార పంచాయతీకి ఆదాయం తీసుకురావాలి

గోనెగండ్ల డిసెంబరు 27 ప్రభాతవార్త

వర్మికంపోస్టు ద్వార గ్రామ పంచాయతీ సిబ్బంది తమ పంచాయతీకి ఆదాయం తీసుకురావాలని గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి,పంచాయతీ కార్యదర్శి సతీష్ కోరారు.శుక్రవారం చెత్త నుంచి సంపద కేంద్రలో తయారు చేసిన వర్మికంపోస్టు ను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1కేజీ వర్మీకంపోస్టు ధర రూ.15లగా నిర్ణయించారు.ఇంటి దగ్గర పూల మొక్కులకు గాను 30 కేజీల వర్మిని కొంత మంది ఉద్యోగులు,ప్రజలు కొనుగోలు చేశారు.ఈ సందర్భంగా గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి,కార్యదర్శి సతీష్ మాట్లాడుతూ గ్రామంలోని ఇండ్ల నుంచి సేకరించిన తడి,పొడి చెత్తలకు వాన పాములను జతచేసి వర్మి కంపోస్టు ఎరువును తయారు. చేశామన్నారు.ఈ వర్మి కంపోస్టు ను మిరప,ఉల్లి,పంటలతో పాటు ఇతర పంటలకు కూడా వేయవచ్చునని పంట దిగుబడి అధికంగా వస్తుందని వారు తెలిపారు.50 కేజీ బస్తా రూ.750గా నిర్ణయించామని,చెత్త నుంచి సంపద తయారి కేంద్రంలో 100(50కేజీ)బస్తాలు ఉన్నాయని అవసరమైన రైతులు కొనుగోలు చేసుకోవచ్చునని తెలిపారు.వర్మి కంపోస్టు ద్వార పంచాయతీ ఆదాయం వస్తుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో శానిటరీఇన్ స్పెక్టర్ మలాంగ్,సుభాన్,అనిల్,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరనిలోటు

వెల్దుర్తి,డిసెంబర్27,ప్రభాతవార్త

భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరనిలోటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.ఖాదర్‌బాష అన్నారు.మాజీ ప్రధాని చిత్రపటానికి ఆయన శుక్రవారం పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఖాదర్‌బాష మాట్లాడుతూ ఆర్థికసంస్కరణలు తెచ్చిన మహానేత మన్మోహన్‌సింగ్ అన్నారు.కాంగ్రెస్ పార్టీలో ఆయనకు సముచిత స్థానం దక్కిందన్నారు. ఆధార్,ఉపాధిహామీ వంటి ఎన్నో పథకాలు తీసుకువచ్చారన్నారు.ఆర్‌బిఐ గవర్నర్‌గా,ఆర్థికమంత్రిగా ఆయన దేశానికి పలుసేవలు అందించారన్నారు.

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

వెల్దుర్తి,డిసెంబర్27,ప్రభాతవార్త

పట్టణంలోని నిరుపేదలకు శుక్రవారం హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం. హరిసింహానాయుడు దుప్పట్లను పంపిణీ చేశారు.చలితీవ్రత పెరుగుతుందడంతో నిరుపేదలు,అభాగ్యులు చలికి విలవిలలాడడం చూసి చలించిపోయిన ఆయన వారికి దుప్పట్లు,స్వెటర్లు అందించారు.ఈ సందర్భంగా హరిసింహానాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిధిలో ఉన్న నిరుపేదలను ఏదో ఒక విధంగా సహాయం చేసి వారిని ఆదుకోవాలని కోరారు.పట్టణంలోనే కాకుండా మండల వ్యాప్తంగా చాలా మంది నిరాశ్రయులు,నిరుపేదలు ఉన్నారని వారిని గుర్తించాలన్నారు.మానవ సేవయే మాధవసేవ అని పురాణాలు సైతం చెబుతున్నాయన్నారు.

## భూ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాం

గోనెగండ్ల డిసెంబరు 27 ప్రభాతవార్త

భూ సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు గాను ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని తహశీల్దార్ కుమారస్వామి,డిప్యూటీ తహశీల్దార్ విష్ణుప్రసాద్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని వేముగోడుగ్రామంలో భూ సర్వే గ్రామ సభ నిర్వహించారు.ఈ గ్రామంలో ఈ సభకు రైతులు,ప్రజలు పెద్ద సంఖ్యలో హజరయ్యారు. ఈ సందర భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేలలో జరిగిన పోరపాట్లను సరిచేసేందుకు రైతుల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ అక్ష్యం అని అన్నారు.గ్రామ రైతులు తమ భూములలో గతంలో సర్వేలు సక్రమంగా నిర్వహించలేదు.మాకు రావాల్సి ఉన్న భూమి ఇక తక్కువగా ఉంది అంటు కొందరు హద్దులు సక్రమంగా చూపలేదని మరి కొందరు ఇలా పలు రకాల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు.పరిశీలించి ఆ సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సొసైటీ రైతులు తప్పనిసరిగా ఈకేవైసి చేయించుకోవాలి

–సిఇఒ రామక్రిష్ణుడు

**వెల్దుర్తి,డిసెంబర్27,ప్రభాతవార్త :** సొసైటీ రైతులు తప్పనిసరిగా ఈకేవైసి చేయించుకోవాలని వెల్దుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ)సిఇఒ రామక్రిష్ణుడు అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని వెల్దుర్తి సొసైటీలో సభ్యత్వం కలిగి రుణాలు తీసుకున్న రైతులందరూ తమ గ్రామ సచివాలయాలలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వద్దకు వెళ్లి ఈకేవైసి చేయించుకోవాలని సూచించారు.రైతులు తమ పొలం పాస్‌బుక్,ఆధార్‌కార్డు తీసుకెళ్లి చేయించుకోవాలని,లేదా ఓటిపి ద్వార సైతం చేయించుకోవచ్చున్నారు.దీంతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి సొసైటీ రైతులకు ఏమైనా సంక్షేమపథకాలు వచ్చిన సమయంలో వాటికి అర్హులవుతారన్నారు.ఈకేవైసికి రైతులు తమ సహకారం అందించాలని ఆయన కోరారు.

## పెంచిన కరెంట్ చార్జీలపై గళమెత్తిన వైసీపీ

– గ్యాస్ లేదు .. బస్సు లేదు ... సూపర్ సిక్స్ లేదు ..!

– ట్రాన్స్ కో కార్యాలయం ఎదుట తలపెట్టిన ధర్నాకు కదిలొచ్చిన శ్రేణులు

**కోడుమూరు,డిసెంబర్ 27, ప్రభాతవార్త :** పెంచిన కరెంట్ చార్జీలపై వైసీపీ గళం విప్పింది. చార్జీలను తగ్గించేదాకా పోరాటాలను విశ్రమించే ప్రసక్తే లేదని నియోజకవర్గంలోని కోడుమూరుప,గూడూరు, సి.బెళగల్ మండలాలల్లోని వైసీపీ శ్రేణులు పోరాటాలకు సిద్ధం అయ్యారు. శుక్రవారం స్థానిక ట్రాన్స్‌కో కార్యాలయం ఎదుట తలెపెట్టిన ధర్నాకు భారీ ఎత్తున ఊరూరా .. నున్న వైసీపీ శ్రేణులు తరలొచ్చారు. ముందుగా స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర మాజీ ప్రధాని మన్‌మోహన్‌సింగ్ మృతిపై వైసీపీ నాయకులు ఆదిమూలపు సతీష్,బి.రఘునాథ్‌రెడ్డి,రమేష్‌నాయుడు,క్రిష్ణారెడ్డి,సునీతారెడ్డిలు సంతాప కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మన్‌మోహన్‌సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయా గ్రామాల నుంచి వచ్చిన వైకాపా నాయకులు,కార్యకర్తలతో కలిసి ట్రాన్స్‌కో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీల్లో కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలపై ఘోరంగా విఫలమైన ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. కరెంట్ బిల్లు .. జేబుకు చిల్లు అంటూ నిరసనలు తెలిపారు. వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వం వర్థిల్లాలంటూ ర్యాలీల్లో నినాదాలతో మారు మ్రోగించారు. ఆ తరువాత ట్రాన్స్‌కో కార్యాలయం ఎదుట వైసీపీ శ్రేణులు అరగంట సేపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నాను నుద్దేశించి వైకాపా నేతలు ఆదిమూలపు సతీష్,బి.రఘునాథ్‌రెడ్డి,సునీతారెడ్డి,రమేష్ నాయుడు,క్రిష్ణారెడ్డిలు కూటమి ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలను తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలల్లో ఇంత వరకు ఏ ఒక్కటి అమలుకు నోచుకోవడం లేదన్నారు. ప్రజలకిస్తామన్న ఉచిత గ్యాస్,ఉచిత బస్సులు,సూపర్ సిక్స్‌లు ఎక్కడా..? అని ఎద్దవా చేశారు. అలాగే ఎన్నికల సమయంలో కుటుంబంలో 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ఇస్తామన్న 15వందల రూపాయలెక్కడా, 50 ఏళ్లు నిండిన బిసిలకు ఇస్తామన్న ఫించన్లు,రైతు భరోసా,తల్లీకి వందనం,ఫీజురియంబర్స్‌మెంట్స్ పథకాలన్నీ కూటమి ప్రభుత్వ గాలికొదిలేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం పెంచిన కరెంట్ చార్జీలను వెంటనే తగ్గించాలని కోరుతూ వైసీపీ శ్రేణులు వినతి ప్రతంను ట్రాన్స్‌కో అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు,సి.బెళగల్,గూడూరు మండలాల వైసీపీ నాయకులు రవికుమార్‌రెడ్డి,సత్యారెడ్డి, లాయర్‌ప్రభాకర్,గోపాల్‌రెడ్డి, దయాకర్, మౌలాలి,రవిశంకర్,జగదీష్,మాదులు,నాగార్జున నాయుడు,శివరాముడు,హనుమంతు,ఎస్.ఎం భాష, జీతూరి ప్రసాద్,కర్ణ,మాసుం తదితరులు పాల్గొన్నారు.

## పూటకు ఓ అబద్దంతో పాలన చేస్తున్న చంద్రబాబు

– డా.దారా సుధీర్

**నందికొట్కూరు,డిసెంబర్ 27,ప్రభాతవార్త:** ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక పూటకు ఓ అబద్దం చెబుతు రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు పాలన చేస్తున్నాడని దీంతో ప్రజలు తిరగబడే రోజులు దగ్గర పడుతున్నాయని వై.యస్.ఆర్.పి. నియోజకవర్గం సమన్వయకర్త డా.ధారా సుధీర్ విమర్శించారు. విధ్యుత్ ఆర్జీల పెంపును నిరసిస్తూ శుక్రవారం పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం విధ్యుత్ డిఈఈ శ్రీనువాసులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా దారా సుధీర్ మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తున్నదని, సమస్యలపై ప్రశ్నించిన వైకాపా నాయకులపై దాడులు, హత్యయత్నాలు, కేసులతో బెదిస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు అనేక చోట్ల విధ్యుత్ చార్జీలు తగ్గిస్తాం, మిగిలిన విధ్యుత్‌ను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారని అధికారం చేపట్టిన ఆరు నెలలలోనే వేల కోట్లు ప్రజలపై భారం మోపుతున్నాడని విధ్యుత్ చార్జీలు తగ్గించేంత వరకు పోరాటం చేస్తామన్నారు. పేద ప్రజలకు మెరుగైన చికిత్సలు అంధించేందుకు ఆరోగ్యశ్రీ పథకానికి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రూ.25 లక్షలకు పెంచిందని దానిని అమలు చేయకుండా ఆయుస్మాన్ భీమా పథకం అంటు చంద్రబాబు ఆరోగ్యశ్రీని ఎత్తివేసేందుకు ప్రణాళిక సిద్దం చేశాడని, అంతే కాకుండా ఫీజురియంబర్స్‌మెంట్, అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, రైతు భరోసా,ఉచితబస్సు హామీలను అమలు చేయకుండా సంక్షమ పథకాలన్నింటిని అన్నింటిని నిర్వీర్యం చేస్తూ ప్రజలపై భారాన్ని మోపుతున్న కూటమి ప్రభుత్వంపై వైకాపా ప్రజలతో కలిసి నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా జడ్పీటీసిలు పోచా జగదీశ్వర్‌రెడ్డి,సోములసుధాకర్‌రెడ్డి, టౌన్ అధ్యక్షుడు మన్సూర్‌అహ్మద్, ప్రచార కమిటీ జిల్లా అధ్యక్షుడు కోకిల రమణారెడ్డి, పుల్యాల నాగిరెడ్డి, తిరుమల్‌రెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, చింతా విజయకుమార్, ల్యాబ్ రవి, వై.వి.రమణ, సులోచనమ్మ, మాదూరి, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేళ పాలలు పాటించక పోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తా

– కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బి.రఘునాథ్‌రెడ్డి

– ప్రభాతవార్త స్పందన

**కోడుమూరు,డిసెంబర్ 27, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో ఉన్న అంగన్ వాడీ సెంటర్లు వేళ పాలలు పాటించక పోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డి అన్నారు. వేళ పాలలు పాటించని అంగన్‌వాడీలు అనే శీర్షిక ప్రభాతవార్తలో వచ్చిన వార్తపై ఆయన స్పందించారు. ఈ మేరకు పట్టణంలోని ఆయా అంగన్ వాడీ సెంటర్స్‌ను తనిఖీ చేశారు. స్థానిక 3వ అంగన్‌వాడీ సెంటర్‌లో విద్యార్థుల హాజర్ శాతాన్ని పరిశీలించారు. ఈ సెంటర్లలో విద్యార్థులకు, గర్భవతులకు అందించే పౌష్టికాహారాలను సక్రమంగా అందించాలని సూచించారు. ఇప్పటి నుంచి తాను ప్రతి నెలకు ఒక సారి అంగన్‌వాడీ సెంటర్లను పరిశీలిస్తామని, అంతే గాక తప్పని సరిగా సెంటర్లల్లో అంగన్‌వాడీ వర్కర్లతో పాటు,ఆయాలు కూడా విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. అలాగే అంగన్‌వాడీ సెంటర్లపై తరుచూ అంగన్‌వాడీ అధికారులు,సూపర్‌వైజర్లు కూడా పర్యవేక్షించాలన్నారు.

## క్యాన్సర్ కణతి తొలగించిన ఎండోక్రైనాలజీ డిపార్ట్మెంట్‌డాక్టర్ పి శ్రీనివాసులు

హెచ్ ఓడి డాక్టర్ సీతారామయ్య యూరాలజీ హెచ్ ఓ డి



**కర్నూల్ హాస్పిటల్ డిసెంబర్ 27 ప్రభాతవార్త :** ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లోనందుగల ఎండ్రోకెనాలజీ డిపార్ట్మెంట్లో డాక్టర్ పి శ్రీనివాసులు హెచ్వోడి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అరుదైన శస్త్ర చికిత్స చేశారు రమణమ్మ 49 వయసు గల మహిళలకు కుడి వైపు కడుపునొప్పితో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు రాగా ఆమెకు సిటి స్కాన్ మరియు కొన్ని పరీ అడ్రినల్ గ్రంధి లో కణతి ఉందని గుర్తించారు ఇందుకు సంబంధించి శాస్త్ర చికిత్స చేయాలని నిర్ధారించుకొని డాక్టర్ సీతారామయ్య హెచ్ ఓ డి యూరాలజీ డిపార్ట్మెంట్ సంప్రదించి ఒక నిర్ధారణకు వచ్చి శాస్త్ర చికిత్స సమయంలో కనితికి ఇరువైపులా కాలయము ఐవిఆర్ అతిపెద్ద రక్తనాలమునకు అతుక్కొని ఉన్నందువలన చాలా కష్టముతో వైద్యులు ఎంతో కష్టపడి విజయవంతం చేశారు ప్రస్తుతం పేషంటు మంచి ఆరోగ్యంతో ఉందని తెలియజేశారు ఈ ఆపరేషన్ లో డాక్టర్ శ్రీనివాసులు హెచ్వోడి పి ముత్య శ్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవితేజ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజశేఖర్ డాక్టర్ మహేష్ నాయక్ అనస్తీసియా డాక్టర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్లు మురళి ప్రభాకర్ డాక్టర్ స్వాతి పీజీ డాక్టర్లు మరియు ఓటి స్టాఫ్ పాల్గొన్నారు

## శివప్రసాద్‌రావుకు ఆళ్లగడ్డ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు ఎపిపిగా అదనపు బాధ్యతలు

**ఆళ్లగడ్డ, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ ఐదవ జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తిని శివప్రసాద్‌రావు ఆళ్లగడ్డ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా అదనపు బాధ్యతలను శు క్రవారం స్వీకరించారు. ఇంతకు ముందు ఆళ్లగడ్డ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇంచార్జీగా ఉన్న నంద్యాల అసిస్టెంట్ సెషన్స్ కోర్టు ఎపిపి గోపాలకృష్ణారెడ్డి స్థానంలో బత్తిని శివప్రసాదరావులు అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఇంచార్జీ బాధ్యతలను అప్పగిస్తు గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేశారు. బత్తిని శివప్రసాదరావు ఆళ్లగడ్డ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించడంతో ఆయనకు పలువురు నా్యయవాదులు అభినందనలు తెలిపారు.

## మాజీ ప్రధాని మృతికి సంతాపం

**చాగలమర్రి, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** భారత దేశ ఆర్థిక వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు అమలుచేసిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి పలువురు సంతాపం తెలిపారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఇంచార్జీ హెచ్‌ఎం శ్రీనివాసులు ఆధ్వర్యంలో మాజీ ప్రధాని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్, రవీంద్రనాథ్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సురేష్ అప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరాన్ని పచ్చని మొక్కలతో స్వాగతం పలుకుదాం

కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:

జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు బర్మా సురేష్..నూతన సంవత్సరానికి పచ్చని మొక్కలతో స్వాగతం పలుకుదామని జన విజ్ఞానవేదిక రాష్ట్ర అధ్యక్షులు బర్మా సురేష్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ఎదురుగా పచ్చని మొక్కలతో స్వాగతం పలికాలని పిలుపునిస్తు జనవిజ్ఞాన వేదిక ఆద్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలపడానికి చాలమంది ఖరీదైన బోకేలు, రక రకాల గ్రీటింగ్ కార్డులు, స్వీట్లు పంచుతుంటారన్నారు. ఖరీదుతో ఇచ్చే కానుకులు ఎంతకాలం ఉంటాయో చెప్పలేం అన్నారు. వాటి వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. బోకేలు, గ్రీటింగ్ కార్డుల వల్ల ఎటువంటి ప్రయోజనం లేదని అదే పచ్చని మొక్కలతో శుభాకాంక్షలు తెలిపితే మొక్కలు ఏవరు వృదాచేయరని వాటిని తప్పకుండా నీరుపోసి పెంచుకుంటారని కావున ప్రజలు మొక్కలతో శుభాకాంక్షలు తెలిపాలని కోరారు. ఈసందర భంగా గ్రీట్ విత్ గ్రీన్ సొసైటి అధ్యక్షులు బి శ్రీరాములు మాట్లాడుతూ సకల జీవజాతుల ఆరోగ్యకర జీవనానికి ఎంతగానో మొక్కలు ఉపయోగపడతాయనా న్నరు. గ్రీట్ విత్ గ్రీన్ (పచ్చదనంతో పలకరింపు) అనే సరికొత్త సంస్కృతిని స్వాగతించడం ద్వారా అయా సందరా భలలో ప్రాణమున్న పచ్చని మొక్కలు ఇస్తు/నాటుతూ పచ్చదనాన్ని పెంచి దేశ సుస్థిరాభివృద్ధిలో మనం భాగస్వాములవుదాం అన్నారు. ఈకార్య క్రమంలో కార్యకర్తలు, రామాంజనేయులు, శేషగిరి, కృష్ణంరాజు, వీరేష్, వివేక్, సయ్యద్ బాష, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా మహాసభలు విజయవంతం చేయండి

ఆలూరు,డిసెంబరు 27,ప్రభాతవార్త

ఈ నెల 29,30వ తేదీల్లో ఎమ్మిగనూరు పట్టణంలో జరుగు సిపిఎం 23వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం ఆలూరు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి పి హనుమంతు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక జ్యోతిబసు భవన్‌లో సిపిఎం జిల్లా మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభల్లో జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళికలు,పోరాటాలు తదితర అంశాలపై తీర్మాణించడం జరుగుతుందన్నారు. ఈ సభలకు రాష్ట్ర,జిల్లా నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కెపి నారాయణస్వామి,ఈశ్వర్‌గౌడ్,ఈరన్న,నాగరాజు,వీరేష్,విఠల్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి టిడిపి కార్యకర్త సభ్యత్వం తప్పనిసరిగా చేయించుకోవాలి

పెద్దకడుబూరు,డిసెంబరు 27,ప్రభాతవార్త

పార్టీలో ఉండే ప్రతి టిడిపి కార్యకర్త సభ్యత్వం తప్పనిసరిగా చేయించుకోవాలని దీంతో కార్యకర్తకు ప్రమాదం జరిగితే పార్టీ అండగా ఉంటుందని టిడిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ నాయకులు కోడిగుడ్ల బొగ్గుల ఏసేపు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో ఎస్‌సి కాలనీలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం వల్లే కార్యకర్తకు రూ.5లక్షల ప్రమాద భీమా వర్తిస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి కార్యకర్త సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీంతో పాటు సభ్యత్వం ఉన్న కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. టిడిపి సభ్యత్వం దాదాపు ముగింపు దశకు వచ్చిందన్నారు.

## పేకాటరాయుళ్లు అరెస్టు..

**హొళగుంద,డిసెంబరు 27,ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్నహ్యాట కొండలో పేకాట స్థావరాలపై దాడి చేసి పేకాటరాయుళ్లను పట్టుకున్నట్లు ఎస్ఐ బాలనరసింహులు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చిన్నహ్యాట కొండల్లో పేకాట ఆడుతున్న ఏడుమంది వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి నగదు రూ.19,590లు ఆరు మోటార్ సైకిళ్లను జప్తు చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## రాజకీయ అజాత శత్రువు మన్మోహన్‌సింగ్

**కర్నూలు విద్య, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ రాజకీయ అజాతశత్రువు అని క్లస్టర్ యూనివర్శిటి వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ అన్నారు. గురువారం మృతిచెందిన మన్మోహన్‌సింగ్‌కు శుక్రవారం క్లస్టర్ యూనివర్శిటిలో వీసీ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర భంగా వీసి ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ మాట్లాడుతూ దేశం గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిందని గుర్తుచేశారు. భారతదేశం ఆర్థికంగా ముందడుగు వేసిందంటే 90 దశకంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ నాటి ఆర్థికమంత్రిగా తీసుకున్న నిర్ణయాల వల్లే భారతదేశం వైపు ప్రపంచ దేశాలు చుస్తున్నాయన్నారు. మన్మోహన్‌సింగ్ విద్యావ్యవస్థలో కూడ మార్పులు తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ యూనివర్శిటి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జే హేమంత్, డీన్ నాగరాజు శెట్టి, అధ్యాపకులు ఫమీద తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం ఖాతాదారులు ఈకెవైసి చేసుకోవాలి

**ఆదోని,డిసెంబరు 27,ప్రభాతవార్త :** మండలంలోని మదిరె సహకార సంఘం ఖాతాదారులు ఈకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని పరపతి సహకార సంఘం సిఈఓ శేషిరెడ్డి,ఇంచార్జ అధికారి మెహబూబ్ భాషలు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈకెవైసి చేయించుకోవడం వల్ల ప్రభుత్వాలు అందిస్తున్న సున్నా వడ్డీరుణాలు,ఎరువులు,రాయితీలు రైతులు పొందవచ్చన్నారు. కేంద్ర సహాయ సహకార శాఖ,హోం శాఖ మంత్రి అమిత్‌షా దేశంలో మరో రెండు లక్షల కొత్త సహకార సంఘాలు ఏర్పాటు చేసి సహకార వ్యవస్థను బలోపేతం చేస్తామని తెలిపారు. ముఖ్యంగా ఈకెవైసి చేయించుకున్న వారికే సంఘంలో ఓటు హక్కు కూడా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## సహకార సంఘం ఖాతాదారులు ఈకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలి

– సహకార సంఘం ఇంచార్జ్ అధికారి శ్రీనివాసులు

**పెద్దకడుబూరు,డిసెంబరు 27,ప్రభాతవార్త :** సహకార సంఘం ఖాతాదారులు ఈకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని సచివాలయ సిబ్బంది ద్వారా ఈకెవైసి చేయించడం జరుగుతుందని ఇందుకు రైతులు సహకరించాలని పెద్దకడుబూరు వ్యవసాయ పరపతి సహకార సంఘం ఇంచార్జ్ అధికారి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆయన సొసైటీ కార్యదర్శి మురళీధర్‌రెడ్డి,సిబ్బంది నారాయణ,రామస్వామిలతో కలిసి మాట్లాడారు. ఈకెవైసి చేయించుకోవడం వల్ల ప్రభుత్వాలు అందించే రాయితీలు రైతులు పొందవచ్చుని,సహకార సంఘాల అభివృద్ధికి కేంద్రం తోడ్పాటు ఇస్తుందన్నారు. సహకార వ్యవస్థ బలోపేతానికి కొత్త సహకార సంఘాలు ఏర్పాటు చేయనుందన్నారు. ఈకెవైసిపై రైతులకు అపోహలు వద్దని ఇది సైబర్ నేరగాళ్లకు సంబంధించిన ఓటిపి కాదని సచివాలయ సిబ్బందిచే పకడ్బందీగా చేపట్టడం జరుగుతుందని ఈ విషయం ప్రతి రైతు తెలుసుకోవాలన్నారు. మరీముఖ్యంగా ఈకెవైసి చేయించుకున్న వారికే సంఘంలో ఓటు హక్కు కూడా ఉంటుందని లేకపోతే ఓటు హక్కు కోల్పోవాల్సి వస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతిరైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి

**చాగలమర్రి, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ రవికుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని చిన్నబోధనం గ్రామంలో రా ్యలీ నిర్వహించి రెవిన్యూ సదసు ్స నిర్వహించారు. ఈసందర భంగా ఆయన మాట్లాడుతూ భూములకు సంబంధించిన సమస్యలపై గ్రామ సభల్లో రైతుల నుంచి సేకరించిన ఆరీజలన్నింటిని పరిశీలించి తక్షణ పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ మద్దిలేటి, వీఆర్వోలు వెంకటరామిరెడ్డి, సోయబ్, సాయినాథ్, సర్వేయర్ రజావలి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని శవాల లభ్యంపై విచారణ

**కొత్తపల్లె, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** కొత్తపల్లె మండలంలో కృష్ణానది పరవాహక ప్రాంత వెంట లభ్యమైన గుర్తుతెలియని శవాల ఆచూకి కోసం ఆత్మకూరు గ్రామీణ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ఎస్ఐ కేశవతో కలిసి విచారణ చేపట్టారు. ఈసందర భంగా ఆత్మకూరు గ్రామీణ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 5న వీరభద్రం, చీమలతిప్పలో, 23న ముసలిమడుగ గ్రామ శివారుల్లో రెండుచోట్ల గుర్తుతెలియని మగ శవాలు లభ్యం అయ్యాయని తెలిపారు. ఆ శవాలు ఏవరి అన్న విషయం ఇంతవరకు తెలియరాలేదన్నారు. దీంతో శుక్రవారం కృష్ణానది పరివాహక ప్రాంతమైన వీరభద్ర దుర్గం చీమల తిప్ప,జనాలగూడెం, బలపాలతిప్ప సిద్దేశ్వరం, సంగమేశ్వరం, కపిలేశ్వరం, ఎర్రమఠం మాడుగుల ముసలిమడుగు గ్రామాల్లో విచారణ చేశామన్నారు. వారు ఏవరు ఈమృతదేహాలు మాకు సంబంధించినవి కావాన్నారు. అయినా త్వరలో ఈ మృతదేహాలు ఏవరివి అన్నది మృతికి గల కారణాలను గుర్తిస్తామనా న్నరు.

## వ్యవసాయ సిబ్బందికి నైపుణ్య శిక్షణా కార్యక్రమం

నంద్యాల టెక్కె, 27 డిసెంబరు, ప్రభాతవార్త:

నంద్యాల జిల్లాలోని క్షేత్రస్థాయి వ్యవసాయ సిబ్బందికి శుక్రవారం నైపుణ్య సామర్థ్య పెంపు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం ఉప వ్యవసాయ సంచాలకులు సరళమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి(డీఏఓ) వైవీ.మురళీకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న పథకాల గురించి రైతులకు క్షేత్రస్థాయి సిబ్బంది వివరించాలని అలాగే ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేయడం ద్వారా అధిక దిగుబడులు ఎలా సాధించవచ్చో రైతులకు తెలపాలని అన్నారు. శాస్త్రవేత్త చైతన్య వివిధ పంటలకు సోకుతున్న తెగుళ్లను గుర్తించి నివారణకు చేపట్టాల్సిన సస్యరక్షణ గురించి సిబ్బందికి వివరించారు. ఈకార్యక్రమంలో కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు చెన్నయ్య, సబ్ డివిజన్‌ల సహాయ వ్యవసాయ సంచాలకులు రాజశేఖర్, ఆంజనేయులు, విజయశేఖర్, రామ్మోహన్‌రెడ్డి, సుధాకర్‌తోపాటు మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## నేడు ప్లాస్టిక్ నిర్మూలన పై చేపట్టబోయే ర్యాలీని జయప్రదం చేయండి

**బనగానపల్లెరూరల్, డిసెంబర్27, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ఆస్థానం, జీఎం టాకీస్ మీదుగా హైస్కూల్ గ్రౌండ్ వరకు ప్లాస్టిక్ నిర్మూలన పై అవగాహన ర్యాలీ రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందని బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఎస్వీ చైతన్య హైస్కూల్ యాజమాన ్యంతో మాట్లాడి శనివారం నిర్వహించే భారీ ర్యాలీలో పాల్గొనాలని ఆయన కోరారు. అదే విధంగా పట్టణంలోని తేదేపా నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు ఈ భారీ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## శ్రీ చౌడేశ్వరిదేవికి వైభవంగా పల్లకి మహోత్సవం

బనగానపల్లెరూరల్, డిసెంబర్27, ప్రభాతవార్త:

బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా అమ్మవారికి వైభవంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు వేకువజామునే అమ్మవారికి ప్రదోషకాల ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అభిషేకాలను ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం సాయంకాలం అమ్మవారి ఉత్సవమూర్తిని అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి ఆలయ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. తదనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారిణి జి.కామేశ్వరమ్మ, ఆలయ అర్చకులు,

# పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని వైసీపీ ఆందోళన

- సూపర్‌సిక్స్ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం
- విద్యుత్ చార్జీలకు పెంపుకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ
- వైసీపీ శ్రేణులు ఎవరు అధైర్యపడవద్దు : మాజీ ఎమ్మెల్యే




**బనగానపల్లె, డిసెంబర్27, ప్రభాతవార్త:** సూపర్‌సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసేలా పాలన సాగిస్తుందని ప్రజావ్యతిరేక విధానాలను చేపట్టే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరుబాటతో పోరాడుతామని బనగానపల్లె నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. వైసీపీ అధ్య క్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం విద్యుత్ చార్జీల పెంపునను నిరసిస్తూ, కూటమి ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ పట్టణంలోని వైసీపీ కార్యాలయం నుండి విద్యుత్ ఏఈడీ కార్యాలయం వరకు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యుత్ వినియోగదారులతో కలిసి పోరుబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యుత్ ఏఈడీ మద్దిలేటికి పెంచిన విద్యుత్‌చార్జీలను తగ్గించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కర్నూలు ఉమ్మడి జిల్లాల జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజల వద్దకు వెళ్లి విద్యుత్ చార్జీలను పెంచబోమని మోసపు వాగ్ధానాలను గుప్పించారని విమర్శించారు. అయితే ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్న ఆరు నెలల కాలంలో రెండుసార్లు విద్యుత్ చార్జీలను పెంచి రాష్ట్ర ప్రజల పై దాదాపుగా రూ.15,485కోట్ల అదనపు భారాన్ని మోపం దారుణమన్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ చార్జీల బాదుడు పై పోరాటానికి సిద్ధమయ్యామన్నారు. విద్యుత్ చార్జీలను పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నాయుడు అనేక సభల్లో జగన్‌మోహన్‌రెడ్డి బాదుడే బాదుడని వెటకారంగా మాట్లాడాన్ని ప్రజలు గమనించారని అయితే నేడు చంద్రబాబు పెంచి విద్యుత్ చార్జీలు బాదుడే బాదుడు కాదా అని సూటిగా ప్రశిస్తున్నామని ఎద్దేవా చేశారు. కరెంట్ చార్జీలు పెంచనే పెంచం సంపద సృష్టిస్తుం ఆ డబ్బుతో కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గిస్తామని చెప్పిన మాటలు ఎక్కడికి పోయాయో చెప్పాలన్నారు. సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా మీకు రూ.15వేలు మీకు రూ.15వేలు, మీకు రూ.18వేలు అంటు చెప్పిన పథకాలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వాగ్ధానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంపద సృష్టిస్తున్న సంపద ఎక్కడికి పోతుందో ఎవరి జేబుల్లోకి పోతుందో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, గుండం శేషిరెడ్డి, ఎంపిపి మానసవీణ, అబ్దుల్ ఖైర్, అబ్దుల్ ఫైజ్, జిల్లెల్ల శంకర్‌రెడ్డి, సిద్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, అత్తార్ జాహీద్ హుస్సేన్, తాహీద్, సన్నల జనార్ధన్‌రెడ్డి, మోదుళ్ల ప్రతాప్‌రెడ్డి, లింగాల పెద్ద శివారెడ్డి, సూర కిషోర్, గాలి హనుమంతరెడ్డి, అల్లె సురేష్‌రెడ్డి, రాముడు, అమడాల భాస్కర్‌రెడ్డి, ఈశ్వర్ నాయక్, కాటసాని రామకృష్ణారెడ్డి, తోట బుచ్చిరెడ్డి, వై.మనోహర్‌రెడ్డి, కోడూరు రామచంద్రారెడ్డి, తూర్పింటి శ్రీనివాసరెడ్డి, వెంకటసుబ్బయ్య, నీలి శ్రీనివాసులు, దేవుడు, అనిల్, సుదర్శన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, జగదీశ్వరరెడ్డి, అంబటి రవికుమార్‌రెడ్డి, కుమ్మరి సురేష్, కలాం, పత్తి రాముడు, నియోజకవర్గంలోని వైసీపీ జెడ్పీటీసీలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వైసీపీ నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు..



**నంద్యాల, డిశంబరు 27, ప్రభాతవార్తప్రతినిధి** భారత మాజీ ప్రధాని గొప్ప ఆర్థిక సంస్కరణ వేత డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గృహంలో దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి వారు చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే శిల్పారవి చంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మనో మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణ వేత్తగా ప్రధానిగా అనేక గొప్ప సంస్కరణలను చేపట్టి అవనికపై భారతదేశ చిత్రపటాన్ని అభివృద్ధి చెందుతున్న ప్రపంచ దేశాల వరుసలో నిలువ పెబెట్టాడని భారతదేశానికి కీర్తి ప్రతిష్టలను తీసుకువచ్చాడని కొనియాడారు. భారత దేశంలో విదేశీ కంపె నీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం, వీరు చేపట్టిన అనేక ఆర్థిక సంస్కరణలని, అంతేకాక భారతదేశాన్ని సూపర్ పవర్ దేశంగా అభివృద్ధి చెందేందుకు డాక్టర్ మన్మోహన్ సింగ్ కృషి ఎంతైనా ఉందని తెలిపారు. దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు హయాంలో కేంద్ర ఆర్థిక మంత్రిగా వారు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు భారత్ ను అగ్రగామి దేశాల్లో ఒకటిగా నిలబెట్టాయనుటలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. డా. మన్మోహన్ సింగ్ అధికారంలో ఉన్న 10 సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని, ప్రధా నంగా ఉపాధి హామీ పథకం ద్వారా నిరుపేదలకు జీవనభృతి కల్పించారని తెలిపారు. ఇలా అనేక గొప్ప కార్యక్రమాలను చేపట్టిన మాజీ ప్రధాని ఆర్థికవేత్త డాక్టర్ మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి పి మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి, దాల్మిల్ అమీర్, కౌన్సిలర్ చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ ,కిరణ్ కుమార్ ,టివి రమణ, శంకర్ నాయక్, రాజా ,నాగరాజు, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలి

- ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్



**ఆలూరు, డిసెంబరు 27, ప్రభాతవార్త** ఆలూరు నియోజకవర్గంలో ఉండే ప్రధాన సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. శుక్రవారం పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్‌ను ఆలూరు తెదేపా ఇంచార్ జ వీరభద్రగౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యలు ఆర్డీఓ భరత్‌నాయక్‌కు విన్నవించినట్లు తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఆర్డీఓ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హాలహర్వి టిడిపి మండల కన్వీనర్ సుధాకర్, సీనియర్ నాయకుడు రామ్‌నాథ్ యాదవ్, సాలెసాబ్, రవి, నాయకులు, కార్యకర్తలు, బివిజి టీం తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్‌సింగ్ మరణం బాధాకరం..

- ఆలూరు ఎమెమ్మల్యే విరుపాక్షి



**ఆలూరు, డిసెంబరు 27, ప్రభాతవార్త** మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ మరణం చాలా బాధాకరమని ఆలూరు ఎమె మ్మల్యే విరుపాక్షి అన్నారు. శుక్రవారం మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్మోహన్‌సింగ్ ప్రధానిగా దేశానికి ఎన్నో సేవలు చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి



**పత్తికొండ, డిసెంబరు 27, ప్రభాతవార్త** పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. విద్యుత్ చార్జీల పెంపుపై పట్టణంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ముందుగా అంబేద్కర్ కూడలిలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపం వ్యక్తం చేసి 2ని॥లు మౌనం పాటించారు. అనంతరం భారీ ర్యాలీతో బయలుదేరి నాలుగు స్థంబాల కూడలిలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలలలోపే దాదాపు నవంబరు, డిసెంబరు నెలలో కరెంటు బిల్లులు దాదాపుగా రూ.15,400కోట్లు పెంచి ప్రజల మీద భారం పెట్టారన్నారు. సంపద సృష్టిస్తానన్న సిఎం చంద్రబాబు పత్తికొండ సమావేశంలో మాట్లాడిన మాటలని ఆమె గుర్తు చేశారు. సంపద అంటే ఇదేనా అని ఎద్దేవ చేశారు. అలాగే కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాలను కచ్చితంగా అమలు చేయాలని లేనిపక్షంలో ప్రభుత్వం మెడలు వంచి పనిచేయిస్తామని తెలిపారు. అనంతరం విద్యుత్ కార్యాలయంలో ఏడికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్.సి.కుల గణనపై సోషల్ ఆడిట్

**నందికొట్కూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎస్.సి.కుల గణనపై సోషల్ ఆడిట్ నిర్వహించు టకు గాను ఎస్.సి. కుల గణన వివరాలను వార్డు సచివాలయాల నందు ప్రదర్శించడం జరిగిందని వాటిపై ఎవరికైనను అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 31 వరకు అభ్యంతరములు స్వీకరించబడునని మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి తెలిపారు. కావున వార్డు సచివాలయమునకు వెళ్లి మీకు సంభంధించిన వివరములను సరిచూసుకోవాలని కమీషనర్ తెలిపారు. అనంతరం జనవరి 6 వరకు అభ్యంతరాలను క్షే స్థాయిలో పరిశీలించబడుతుందని, సమగ్ర వివరాల సేకరణ అనంతరం జనవరి 10వ తేదీన కుల గణన తుది వివరాలను వార్డు సచివాలయముల యందు ప్రదర్శించ బడుతుందని ఆమె తెలిపారు.

## నా బనగానపల్లె నా ఆరోగ్యం.. మెగా ర్యాలీని విజయవంతం చేయండి

**బనగానపల్లెరూరల్, డిసెంబర్27, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని సంకల్పంతో రా ష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రా ష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి గత రెండు నెలలుగా నా బనగానపల్లె నా ఆరోగ్యం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే పట్టణంలోని పలు వ్యాపార సంస్థల యజమానులతో, పలు విద్యాసంస్థ యాజమాన్యాలను కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాల గురించి వారికి వివరించారు. తద్వారా సాధారణ ప్రజల్లో సైతం నా



బనగానపల్లె నా ఆరోగ్యం కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిర్మూలనకు భారీ మెగా ర్యాలీని నిర్వహించాలని బీసీ ఇందిరారెడ్డి సంకల్పించారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ శనివారం ఉదయం 10గంటలకు టీడీపీ కార్యాలయం నుంచి ఆస్థానం, జీఎం టాకీస్, పెట్రోల్‌బంకు ప్రధాన కూడలి మీదుగా హైస్కూల్ గ్రౌండ్‌కు మెగా ర్యాలీ చేరుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ మెగా ర్యాలీలో రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి కూడా పాల్గొంటారని ఆమె తెలిపారు. కావునా బనగానపల్లె పట్టణంలోని తేదేపా నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు ప్రతిఒక్కరు తప్పనిసరిగా మెగా ర్యాలీలో పాల్గొని బనగానపల్లెను క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చేందుకు తమ వంతు సహకారం అందించాలని బీసీ ఇందిరారెడ్డి కోరారు.

## విద్యుత్ చార్జీలు బాదుడు పై ఆలూరు ఎమ్మెల్యే సబ్‌స్టేషన్ ముట్టడి

- ఈ స్థాయిలో విద్యుత్ చార్జీలు పెంచుతారా మోసం వంచన.. మీ నైజం
- ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి

**ఆలూరు రూరల్, డిసెంబర్27, ప్రభాతవార్త:** ఆలూరు పట్టణంలో ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ నుండి విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు ఆలూరు నియోజకవర్గ వైసీపీ కార్యకర్తలు పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా శుక్రవారం భారీ ఎత్తున నిరసన తెలిపారు. అలాగే పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలంటూ ఆలూరు సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ విషయం పై ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విద్యుత్ చార్జీలను తగ్గిస్తామంటూ మీరు సొంతంగా విద్యుత్ తయారు చేసుకునే విధంగా రూపకల్పన చేస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు ఈ రోజు ప్రభుత్వం ఏర్పడి పట్టుమని ఏడు నెలలు గడవక ముందే విద్యుత్ చార్జీలను పెంచి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని విద్యుత్ పై వేల కోట్లు బాదుతున్న కూటమి సర్కార్ పై ఆయన మండిపడ్డారు. వెంటనే పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే మున్ముందు రాష్ట్ర వ్యాప్తంగా భారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు బుసిని వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీలు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ శశికళ(వైసీపీ మహిళా నాయకురాలు), ఆలూరు మండల వైసీపీ కో కన్వీనర్ అరికెర వీరేష్, కొట్టాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విద్యుత్ చార్జీలను తగ్గించాలి

; మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

- పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని ఆదోనిలో భారీ ప్రదర్శన



**ఆదోనిలీగల్, డిశంబర్27, ప్రభాతవార్త;** ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబునాయుడు తుంగలో తొక్కారని, ప్రజల హామీ మేరకు ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీలను పెంచబోనని హామీ ఇచ్చి నేడు మోయలేని భారాన్ని ప్రజలపై మోపారని వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ డా.మధుసూదన్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా పార్టీ కార్యాలయం నుంచి భారీ ఎత్తున మోటార్ సైకిళ్లపై ప్రదర్శన చేపట్టారు. ఎస్‌కేడీ కాలనీలోని వైసీపీ కార్యాలయం నుంచి బైకు ర్యాలీని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మాజీ ఎమ్మెల్యే మోటార్ సైకిల్ నడుపుతూ కార్యకర్తలు, నాయకులను ఉత్తేజపరిచారు. ఆలూరు రోడ్డులోని డీఈ కార్యాలయం వద్దకు చేరుకుని ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంపును ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఉత్తుత్తి హామీలను ప్రజలకు చెప్పి గద్దెనెక్కిన తర్వాత వాటిని అమలు చేయడంలో కాలయాపన చేయడం ఏమిటని సీఎం చంద్రబాబునాయుడిని ప్రశ్నించారు. విద్యుత్ చార్జీలను తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీసీ సాంస్కృతిక జిల్లా విభాగం అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, మున్సిపల్ విభాగం జిల్లాధ్యక్షులు నాగరాజ్, మహిళా నాయకురాళ్లు శ్రీలక్ష్మి, మంజుల, రేణుక, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పోలకల్ మునిస్వామి, పట్టణ గౌరవాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, కౌన్సిలర్లు ఫయాజ్ అహ్మద్, రాజేశ్వర్‌రెడ్డి, రహమాన్, తాయన్న, చలపతి, మధు, గోవిందరాజులు, నాయకులు నల్లారెడ్డి, అమాన్, ప్రతాపరెడ్డి, బి.తాయన్న తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంకు సేవలను ఖాతదారులు సద్వినియోగం చేసుకోండి

: ఆత్మకూరు పట్టణంలో నూతన కెనరా బ్యాంకు ప్రారంభం
: బ్యాంకు ఆర్థిక లావదేవీలు రుణ సౌకర్యాలు కల్పిస్తాం
: రాష్ట్ర కెనరా బ్యాంకు జనరల్ మేనేజర్ పాండురంగ మితంతాయ






**ఆత్మకూరు, డిసెంబర్27, ప్రభాతవార్త:** కెనరా బా ్యంకు సేవలను ఖాతదారులు సద్విని యోగం చేసుకునే విదంగా ఆత్మకూరు ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకోని రావడం జరిగిందని కెనరా బ్యాంకు రాష్ట్ర జనరల్ మేనేజర్ పాండురంగ మితంతాయ, కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాల కెనరా బ్యాంకు అసిస్టేంట్ జనరల్ మేనేజర్ సుశాంత్‌కుమార్‌లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం ఆవరణంలో కెనరా బ్యాంకు ప్రారంబోత్సవానికి ముఖ్య అతిధులుగా హజరైయారు. ముందుగా ఆత్మకూరు కెనరా బ్యాంకు మేనేజర్ నూర్‌అహ్మద్, డివిజనల్ మేనేజర్ రఘువీర్ సురేష్‌కుమార్‌లు ముఖ్య అతిధులుగా పూలపూష్పాలతో శాలువలతో ఘనంగా సత్కరించి ఆహ్వానం పలికారు. అనంతరం ప్రారంబోత్సవం చేసి జ్యోతి ప్రజ్వలనతో బ్యాంకు సేవలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కెనరా బా ్యంకు రాష్ట్ర జనరల్ మేనేజర్ తిరుపతి సర్కిల్ మేనేజర్‌గా పాండురంగ మితంతయ మాట్లాడుతూ కెనరా బ్యాంకు సేవలు దేశ వ్యాప్తంగా విస్తరింపచేసి వ్యాపార రంగంలో 3వ స్థానంలో నిలచిందని గుర్తు చేశారు. కెనరా బ్యాంకు బ్రాంచ్‌లు దేశంలో దాదాపు 9500లు ఉన్నాయని తెలిపారు. ఆత్మకూరు ప్రాంతంలో నంద్యాల, కర్నూలు ఉమ్మడి జిల్లాలో పరిధిలో 51వ బ్రాంచ్‌గా ప్రారంభోత్సవం చేయడం హర్శించదగ విషయమన్నారు. ఆత్మకూరు పరిసరా ప్రాంతాల గ్రామల ప్రజలు మా బ్యాంకులో ఖాతాలను ప్రారంభించుకోని బ్యాంకు అధికారులతో రుణ సౌకర్యాలు, లావదేవీలు, ఆర్థిక ఉపాధి అవకాశాల కోసం ఇతర రుణ సౌకర్యాలు కల్పించే విదంగా బ్యాంకు అధికారుల యంత్రాంగం కెనరా బ్యాంకు సేవలు అందించేందుకు ముందుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ పాండురంగనాయక్, మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, ఎల్ఐసి నోడల్ అధికారి కరీంబాష, వెటర్నరి డాక్టర్ బాస్కర్, బ్రాంచ్ అధికారులు, ఎల్ఐసి ఏజెంట్లు, ఖాతదారులు, తదితరులు పాల్గోన్నారు.

## కరెంటుచార్జీలపై కన్నెర్రచేసిన వైసీపీ పార్టీ

- భారీగా తరలివచ్చిన వైసీపీ శ్రేణులు



**కర్నూలు అర్బన్, డిసెంబర్ 27, ప్రభాతవార్తః** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుమేరకు నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తు ర్యాలీగా వెళ్లి విద్యుత్‌శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని ఎస్సీ, ఎస్టీలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్ కొనసాగించాలి, తక్షణమే గృహా వినియోగదారులపై మోపిన రూ.15,485.36 కోట్ల చార్జీల బాదుడును వెనక్కు తీసుకోవాలని, ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామివిధంగా చార్జీల పెంపును నిలిపివేయాలని చార్జీలను తగ్గించకపోతే పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని విద్యుత్‌శాఖాధికారి ఎస్ఈకి అందజేశారు. ఈర్యాలీకి పెద్దఎత్తున వైసీపీ నాయకులు, కార్యకర ్తలు అభిమానులురావడంతో చెన్నమ్మ సర్కిల్ నుండి బళ్లారి చౌరస్తా మీదుగా కరెంటు అఫీసు వరకు ట్రాఫిక్ స్థంబించి పోయింది. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు, అనుబంధ జిల్లా విభాగాల అధ్యక్షులు, కల్లూరు, ఓర్వకలు, గడివేముల, పాణ్యం నాయకులు, కార్యర్తలు పెద్ద అభిమానులు ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదు

- ప్రజల నెత్తిన కరెంటు ఛార్జీలు తగదు
- మంత్రాలయం ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి



**మంత్రాలయం, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలపై కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీల మాదిరిగా ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తే ప్రజలనుండి తిరుగుబాటు తప్పదని, ప్రజల నెత్తిన కరెంటు ఛార్జీలు పెంచడం తగదని మంత్రాలయం ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు. శుక్రవారం వైసిపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంత్రాలయంలో పెంచిన విద్యుత్ ఛార్జీలపై పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎంఎల్‌ఏకు స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానిక అబోడే హోటల్‌నుండి రాఘవేంద్ర సర్కిల్ మీదుగా విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు మహాధర్నా కార్యక్రమం చేశారు. ఏడిఈ శాంతిస్వరూప్, ఏఈ గోవిందుకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భ:గా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రావడానికి ప్రజలకు అనేక రకాల ఛార్ జలు పెంచబోమని, అవసరమైతే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని తెలియజేశారన్నారు. సూపర్‌సిక్ ్స పథకాలను గాలికి వదిలేశారన్నారు. ఎని ్నకల సమయంలో బాబు ఇచ్చిన గ్యారెంటీ ఒట్టి బూటకమన్నారు. బాదుడు మాత్రం గ్యారెంటీ అని పేర్కొన్నారు. రానున్న జమిలి ఎన్నికల్లో వైసిపి పార్టీ అధికారంలోకి రావడం గ్యారెంటీ, నేను నియోజకవర్గానికి అయిదవసారి ఎంఎల్‌ఏగా గెలవడంగ్యారెంటీ అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మంత్రాలయం, కౌతాళం, కోసిగి, పెద్దకడబూరు మండల అధ్యక్షులు భీంరెడ్డి, ప్రహ్లాదాచారి, బెట్టన్నగౌడు వైసిపినాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే రద్దు చేయాలి : మాజీ ఎంఎల్‌ఏ




**ఆత్మకూరు, డిసెంబర్27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే రద్దు చేయాలని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్‌ఏ శిల్పా చక్రపాణిరెడ్డి ప్రభుత్వాని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని వైసిపి నాయకుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున్న ర్యాలీ కార్యక్రమంను ప్రారంభించారు. ముందుగా వైసిపి కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న క్రమంలో పోలీసులు రావడంతో బైక్ ర్యాలీని విరమించుకోని పాదయాత్రగా ఆత్మకూరు విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు తరలి వెళ్లి ఏడికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంఎల్‌ఏ శిల్పా చక్రఫాణిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలపై విద్యుత్ చార్జీల బారం మోపి దోపిడిపరిపాలనగా కొనసాగిస్తున్నారని అన్నారు. వైసిపి రాష్ట ్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహాన్‌రెడ్డి ఆదేశాల మేరకు 175 అసెంబీ స్థానాలలో వైసిపి ఇంచార్జీలు, మాజీ ఎంఎల్‌ఏల ఆద్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగించడం జరిగిందన్నారు. పేద ప్రజలపై పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కుందూరు శివారెడ్డి, ఎన్ఎస్ సయ్యద్‌మీర్, మోమిన్ అహ్మద్‌హుసేన్, మోమిన్ ముస్తాఫ, మాజీ మారె ్కట్‌యార్డు చైర్మన్ బాలస్వామియాదవ్, పట్టణ అధ్యక్షులు ఎన్ఎస్ సయ్యద్‌మీర్, వరకవి నాగరాజు, అంజాద్‌అలి, కౌన్సిలర్లు, మహిళ నాయకురాలు దరగమ్మ, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.